:: “సుందరకాండ పఠనం” - ప్రారంభంలో - శ్రీ అన్నమాచార్య సంకీర్తన :: (09.08.2020)

01. పల్లవి : బ్రహ్మ పూజించే రఘుపతి విభీషుణు కిచ్చె !
బ్రహ్మణ్యుఁడీ రంగపతిఁ గొలువరో !! !! బ్రహ్మ !!

02. చరణం : కావేరీ మధ్య రంగక్షేత్ర మల్లదిగో !
శ్రీవిమాన మదిగో శేషపర్యంక మిదె !
దేవుఁ డల్లదె వాఁడే దేవి శ్రీ లక్ష్మి యదె !
సేవించరో నాభిఁ జిగురించె వతఁడూ !! !! బ్రహ్మ !!

03. చరణం : యేడు గోడలు నవిగో యెసఁగు పూఁదోఁపు లవె !
కూడి దామోదరపుర గోపుర మదె !
తోడ వేయిగంబాల దొడ్డమంటప మదిగో !
చూడరో పసిఁడి మించులకంబ మదిగో !! !! బ్రహ్మ !!

04. చరణం : ఆళువారలు వారే యంగరంగవిభవ మదే !
వాలు శ్రీ వైష్ణవపు వాడ లవిగో !
ఆలీల శ్రీ వేంకటేశుఁడై వర మిచ్చీని !
తాలిముల శ్రీరంగ దైవముఁ గొలువరో !! !! బ్రహ్మ !!

- - -